విలేకరులు కావలెను

ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను

తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును


JBN NEWS 24/7

MOBILE : 8886090199, 9885211993,



# అనంత ప్రభ

తెలుగు దిన పత్రిక


అనంతపురం శ్రీ సత్యసాయి 5

గురువారం 22 మే 2025


# సమస్యలు పునరావృతం కాకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

అనంతపురం, మే 21 (అనంత ప్రభ)
జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు దృష్టికి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు మరియు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, డిప్యూటీ సిఈఓ రామసుబ్బయ్య, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, ఉమ్మడి అనంత జిల్లాలలో సమస్యలను జడ్పిటిసిలు, ఎంపీపీలు ఆయా శాఖల అధికారులకు లికిత పూర్వకంగా అందజేయాలని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ లో పలు మరమ్మతు పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, సమస్యల పరిష్కరించిన తర్వాత సభ్యులకు తగిన సమాచారం అందించాలనన్నారు.

అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జడ్పీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా సర్వజన ఆస్పత్రిలో రాత్రిపూట కూడా తనిఖీలు చేయాలని, రాత్రిపూట డ్యూటీ వేసిన వారు ఎమర్జెన్సీలో ఉన్నారా లేదా అనేది తనిఖీలు చేయాలని ఆసుపత్రిని మరింత బలోపేతం చేయాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ ని ఆదేశించారు. పలు పీహెచ్సీలలో ఆయా పడకలకు సరిపడాకంటే ఎక్కువమంది వస్తున్నారని, డ్రగ్స్ బడ్జెట్ కోసం స్పెషల్ సెక్రటరీకి లేఖ రాశామని, పీహెచ్సిలలో ఖాళీల గురించి ప్రతిపాదనలు పంపించామని, రాబోయే రోజుల్లో సేవలను మరింత మెరుగు పరుస్తామన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో తాము పర్యటించామని, వజ్రకరూరు పిహెచ్సిలో డాక్టర్లు ఉన్నారా లేదా అనేది చూడాలని, లేకపోతే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని డిసిహెచ్ఎస్ ని ఆదేశించారు. శెట్టూరు పిహెచ్సిని తనిఖీ చేసి డాక్టర్లు ఎందుకు అందుబాటులో ఉండడం లేదో రెండు వారాలలోపు నివేదిక అందించాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గర్భవతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉందని, సీఎం ఎంపీల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకున్నారని, జిల్లా పర్యటనలో రాష్ట్ర గవర్నర్ దృష్టికి కూడా ఈ విషయమై ప్రజా ప్రతినిధులు తీసుకురావడం జరిగిందని, కేంద్రం క్షుణ్ణంగా పరిశీలించి మంచి నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామన్నారు. ఇటీవల ఆసుపత్రులకు హెచ్డిఎస్ నిధులు ఇచ్చామన్నారు.గ్రూప్ 4 ఉద్యోగుల నియామకానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ఆసుపత్రులలో నర్సులు, టెక్నీషియన్లు నియామకానికి నోటిఫికేషన్ జారీచేశామన్నారు. రెండు వారాల్లో వీటిని పూర్తి చేస్తామన్నారు.పిహెచ్సి, సిహెచ్సి తనిఖీలకు సంబంధించిన ప్రొఫార్మాను తయారు చేయాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లను ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లోని పిహెచ్సి, సిహెచ్సిలను వికేంద్రీకరణ చేశామని,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు




వారానికి ఒక పిహెచ్సి, సిహెచ్సిలను తనిఖీ చేసేలా చూడాలన్నారు. వారిచ్చే నివేదికల ఆధారంగా జిల్లా యూనిట్ గా డి ఎం హెచ్ ఓ చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసేందుకు ఉత్సాహంగా ఉన్న గైనకాలజిస్ట్ లు, చిన్నపిల్లల స్పెషలిస్టులు ఎవరైనా ఉంటే తెలియజేయాలని, వాకిన్ ఇంటర్వ్యూలు చేసి వారిని నియమిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులు చేయకపోయినా డబ్బులు తీసుకోవడంపై ఏపిడిలను నియమించి తప్పులు జరిగితే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని డ్వామా పిడి ని ఆదేశించారు. త్వరలో రెవెన్యూ ప్రమోషన్లు జరుగుతాయని, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లకు కూడా ప్రమోషన్లు ఇస్తామని, ఆయాచోట్ల ఖాళీల సమస్య పరిష్కరిస్తామన్నారు. చుక్కల భూములకు సంబంధించి ప్రతి శుక్రవారం జాబితాపై సమావేశం పెట్టి దరఖాస్తులను పరిష్కారం చేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి వివరాలను తెలియజేయాలని, అట్టి వారి భూములను చుక్కలభూమినుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చుక్కల భూములు సాగు చేసుకుంటున్న వారి అడంగల్ చూపించి బ్యాంకులు రుణాలు ఇవ్వాలని అధికారులు బ్యాంకులకు చెప్పాలని, ఈ విషయమై బ్యాంకులకు లిఖితపూర్వకంగా ఆదేశాలు కూడా జారీ చేస్తామన్నారు. చెరువుల కింద ,లోతట్టు ప్రాంతాల్లో, కాలువలు, వంకలలో అక్రమంగా ఇల్లు కట్టుకుని ఉన్న వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయమై వారికి నోటీసులు కూడా ఇది వరకే జారీ చేశామని, నీళ్లు రాకమునుపే లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని మరొకమారు విజ్ఞప్తి చేశారు. కొత్తగా వచ్చిన ఆయా మండలాల ఏఈలకు ప్రోటోకాల్ గురించి వివరించాలని ఏపీఎస్పిడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సభ్యులు తీసుకువచ్చిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు.

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. అనంతపురం సర్వజన ఆస్పత్రిలో రోజుకు 2 వేలు వరకు తక్కువ కాకుండా ఓపిలు చూడడం జరుగుతోందని, తాము హాస్పిటల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని, గత నాలుగైదు నెలల నుంచి ఆస్పత్రి గాడిలో పడిందన్నారు. జిజిహెచ్ కు వచ్చిన ప్రతి రోగికి తగిన చికిత్స అందించి పంపిస్తున్నారన్నారు.

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ శెట్టూరు పీహెచ్సీలో డాక్టర్లు లేక ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని, పేదవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, డాక్టర్లను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. గత ఐదు ఏళ్లలో ఎలాంటి రోడ్లు వేయలేదన్నారు. 50 ఏళ్ల నుంచి జిల్లాకు, కళ్యాణదుర్గంలో హాస్పిటల్ ద్వారా సేవలు చేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కి సంబంధించిన సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి తాను రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి విన్నవించుకున్నామని, ఈ విషయమై 2024 లో ఆగస్టులో కేంద్ర మంత్రి అమిత్ షాకు లేఖ రాశామని, ఆయన తిరిగి సమాధానం కూడా ఇచ్చారన్నారు. ఆర్డిటిని అందరం కలిసికట్టుగా కాపాడుకుందామన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ చుక్కల భూముల విషయమై అత్యవసరమైన, స్పష్టమైన కేసులకు సంబంధించి రైతుల వివరాలు అందించాలని, దరఖాస్తులు ఏ సాయిలో ఉన్నాయో తెప్పించుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నార్పల జడ్పిటిసి మరియు జెడ్పి డిప్యూటీ చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని పిహెచ్సిలో స్కానింగ్ మిషన్ నిరుపయోగంగా ఉందని, స్కానింగ్ మిషన్ ఆపరేటర్ ను ఏర్పాటు చేయాలని, గర్భవతులకు స్కానింగ్ చేయించేలా చూడాలని, 55 వేల జనాభా ఉన్న మండలంలో ఆసుపత్రిని 30 పడకలకి పెంచాలని,24 గంటల పాటు డ్యూటీ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, నగరంలోని జిజిహెచ్ లో శుభ్రత పాటించేలా చూడాలని, జెడ్పీ షాపులు నిరుపయోగంగా ఉన్నాయని, జడ్పీలో సభ్యులకు కోసం ఏర్పాటు చేసిన వసతి గృహాలు నిరుపయోగంగా ఉందని వాటినిఅవసరమైన మరమ్మతులు చేయించి సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వజ్రకరూరు ఎంపీపీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఆసుపత్రి కట్టించామని, డాక్టర్లను, నర్సులను ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలో నిర్వహించే సమావేశాలకు విద్యుత్ ఏఈ రావడం లేదన్నారు. శెట్టూరు జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలోని పీహెచ్సీలో తగిన సిబ్బంది లేరన్నారు. ఆత్మకూరు జెడ్పిటిసి మాట్లాడుతూ పిహెచ్సిలో స్వీపర్ లేరని, రోగులకు మందులు అందడం లేదని, సమస్యలు పరిష్కరించాలని అంబులెన్సును పనిచేసేలా చూడాలన్నారు. జడ్పిటిసి మాట్లాడుతూ పశువుల షెడ్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఎమ్మెల్యే చెప్పాలని అధికారి నిర్లక్ష్యమైన సమాధానం చెప్పారన్నారు. అనంతపురం రూరల్ జెడ్పిటిసి మాట్లాడుతూ ఉపాధి పనులలో అవకతవకలు చేస్తున్నారని, కక్కలపల్లి, చియ్యేడు, కామారుపల్లి, తదితర గ్రామాల్లో పలువురు టెక్నికల్ అసిస్టెంట్లు 20 మంది కూలీలు పనులకు వచ్చినా 60 మంది వచ్చినట్లు రాస్తున్నారన్నారు. నల్లమడ జడ్పిటిసి మాట్లాడుతూ 2014 నుంచి చుక్కల భూముల దరఖాస్తుల పెండింగ్ ఉన్నాయని,వాటిని తొలగించాలన్నారు. రొళ్ల జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలో రైతులు ట్రాన్స్ఫార్మర్ల కోసం దరఖాస్తు చేశారని, సీనియారిటీ లేకుండా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ట్రాన్స్ఫార్మర్లు ఇస్తున్నారని, సీనియార్టీ ప్రకారం ట్రాన్స్ఫార్మర్లు ఇచ్చేలా చూడాలన్నారు. కళ్యాణదుర్గం ఎంపిపి మాట్లాడుతూ ఎంపీపీ కార్యాలయానికి తగిన సిబ్బందిని నియమించాలన్నారు. ఇలా పలువురు ఎంపీటీసీ, జడ్పిటిసిలు తమ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆయా శాఖల జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు

# సబ్సిడీతో నాణ్యమైన వేరుశనగ పంపిణీ చేసేలా చర్యలు

## - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం, మే 21 (అనంత ప్రభ)
ఖరీఫ్ సాగు కోసం రైతులకు పంపిణీ చేసే వేరుశనగ విత్తన కాయలకు ప్రభుత్వం అందించే సబ్సిడీ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు బుధవారం చర్చించారు. వేరుశనగ మరియు కంది సబ్సిడీ, సరఫరాలో ఏర్పడే సమస్యలపై అచ్చెన్నాయుడు గారిని వ్యక్తిగతంగా కలిసి ఈ సమస్యను వివరించారు. ఈ సమావేశంలో మంత్రివర్యులు సమస్యలపై సమగ్రంగా చర్చించగా, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు గారు కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులతో తక్షణమే చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని సత్యకుమార్ గారికి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సత్యకుమార్ గారు సత్యసాయి జిల్లా కలెక్టర్ మరియు డిఏఓ తో కూడా మాట్లాడారు. కలెక్టర్ గారికి మరియు డిఏఓ కు సంబంధిత అంశాలను వివరించి, సబ్సిడీ పంపిణీలో లోపం లేకుండా త్వరితగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేరుశనగ కాయల కోసం పంపిణీ కేంద్రాల వద్దకు వచ్చే రైతుల కోసం అన్ని సౌకర్యాలను కల్పించాలని ,



నాణ్యతలో రాజీ లేకుండా నాణ్యమైన విత్తన కాయలను పంపిణీ చేయాలన్నారు. పంపిణీలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు . రైతుల పక్షాన నిలబడి నాణ్యమైన విత్తన కాయలను అందజేయడానికి కృషి చేస్తున్న మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారికి సత్యసాయి జిల్లా రైతులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు

# అనుమతి లేకుండా ఛాంబర్ లోకి చొరబడటం తగునా

అనంతపురం, మే 21 (అనంత ప్రభ) అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలోని నగర ప్రథమ పౌరుడైన మేయర్ ఛాంబర్ లోకి తెలుగుదేశంపార్టీ నాయకులు చొరబడటం తగదని మేయర్ వసీమ్ అన్నారు.
బుధవారం టీడీపీ నేతలు
మేయర్ ఛాంబర్ లోకి చొరబడి సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోలను పెట్టడాన్ని మేయర్ తప్పు బట్టారు.
టీడీపీ నేతల తీరు తగదన్నారు.
నా అనుమతి లేకుండా ఛాంబర్ లోకి ఎలా వస్తారని ప్రశ్నించారు.
టీడీపీ నేతలకు కనీసం ప్రొటోకాల్ తెలియదా అని నీలాదీశారు. నా ఛాంబర్ లోకి ప్రవేశించందాన్ని చూస్తే దౌర్జన్యమే మీ విధానమా అని అందరూ అనుకొనే పరిస్థితి ఏర్పడిందన్నారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం ఫోటోలు పెట్టాలనుకుంటే కమిషనర్ ను సంప్రదించాలన్నారు.
ఆ తర్వాతే అధికారికంగా పెట్టాలే కానీ చొరబడి పెట్టడం ఏ విధానం అన్నారు.



జెడ్పీ కార్యాలయం లో టీడీపీ ఎమ్మెల్యేల తీరును ఖండిస్తున్నా మన్నారు.
టీడీపీ ఎమ్మెల్యేలు దౌర్జన్యం గా మహిళా చైర్ పర్సన్ ఛాంబర్ లోకి అనుమతి లేకుండా ఎలా వెళ్తారు అని తప్పు బట్టారు. కనీసం
టీడీపీ నేతలకు సభ్యతా సంస్కారం తెలీదా అని నీలాదీశారు. రాష్ట్రంలో అమలు అవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగం లో భాగంగా అనంతపురం లో కూడా అమలు చేస్తున్నారా అని గుర్తు చేశారు

# ఆపరేషన్ సింధూర్ అనంతరం భారత సైనికుల సేవలకు గౌరవంగా, ఎస్ ఆర్ఐటి కళాశాల నుండి రూ.10 లక్షల విరాళం

శింగనమల, మే 21 (అనంత ప్రభ)
దేశ రక్షణ కోసం నిరంతరం ప్రాణాలను తృణప్రాయంగా భావించి సేవలందిస్తున్న భారత సైనికుల పట్ల కృతజ్ఞతగా, అనంతపురంలోని శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తరఫున రూ. 10,00,000/- (పది లక్షలు రూపాయలు) విరాళాన్ని భారత సైన్యానికి అందజేశారు.

ఈ విరాళం ముఖ్యంగా ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత సైనికులు ప్రదర్శించిన సాహసానికి, త్యాగానికి గుర్తింపుగా అందించబడింది.

ఈ సందర్భంగా, ఎస్ ఆర్ఐటి కళాశాల ఛైర్‌పర్సన్ శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి (మాజీ ఎమ్మెల్యే) మరియు వైస్ చైర్మన్ డాక్టర్ ఎం. రంజిత్ రెడ్డి కలిసి, ఈ విరాళాన్ని హైదరాబాద్‌లోని తెలంగాణ %డ% ఆంధ్ర సబ్ ఏరియాకు చెందిన ప్రముఖ సైనికాధికారులు బ్రిగేడియర్ నంజుందేశ్వర ఎన్.వి. కర్నల్ వి. సురేష్ గౌడ్ సమక్షంలో అందజేశారు.


ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ



దేశ రక్షణ కోసం పనిచేసే ప్రతి సైనికుడికి మనం రుణపడి ఉంటాం. ఈ విరాళం మా కళాశాల తరఫున అర్పించిన ఒక చిన్న నివాళి మాత్రమే. విద్యాసంస్థలుగా మేము యువతలో దేశభక్తిని పెంపొందించాలి. మన విద్యార్థుల్లో జాతీయ స్పృహ కలిగించడమే మమ్మల్ని ముందుకు నడిపించే లక్ష్యం. ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు%ో% మనం భారత సైన్యానికి, వారి కుటుంబాలకి పక్కన నిలిచామనే భరోసా. ఈ చర్య ద్వారా యువతలో దేశపట్ల బాధ్యతను కలిగించడమే మా లక్ష్యం" అని తెలిపారు

# ఎంపీడీవో కార్యాలయం నందు ప్రోటో కాల్స్ పై ధుమారం..

ఆత్మకూరు, మే 21 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రజా ప్రతినిధుల ప్రోట్ కాల్స్ ను ఏర్పాటుచేసిన బోర్డులో వైస్ ఎంపీపీ-2 హొదా ను , ఒకరిని ఒకరకంగా ఇంకొకరిని మరొ రకంగా చిన్న చూపు చూస్తు కించపరిచే విధంగా అవమానిస్తున్నట్లుగా ప్రోటోకాల్స్ కనిపించడంతో మండల వ్యాప్తంగా ధుమారం రేగుతోంది. దాంతో ప్రోటోకాల్స్ బోర్డు ఏర్పాటుచేసిన వారు ఉద్దేశపూర్వకంగా చేశారన్న అనుమానాలు లేకపోలేదు. ప్రోటోకాల్స్ పాటించాల్సిన అధికారులు మాత్రం అడిగేది ఎవరు అంత మా ఇష్టం అన్నట్టుగా..? ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా ప్రతినిధుల ప్రోటోకాల్స్ బోర్డు మండల వ్యాప్తంగా చర్చనియాంశమైంది. అయితే కార్యాలయం నందు ప్రజా ప్రతినిధుల యొక్క ప్రోటో కాల్స్ బోర్డ్ లో ప్రజాప్రతినిధుల స్థాయి, హొదా ను బట్టి బోర్డు నందు ప్రజా ప్రతినిధులు క్యాడర్లను, పేర్లను రాయాల్సి ఉంటుంది. ఒక ఎంపీపీ, ఇద్దరు వైస్ ఎంపీపీ,లు ఉన్నచోట ప్రోటో కాల్స్ బోర్డ్ నందు ఒక వైస్ ఎంపీపీ-2 హొదాను ...పై వరుసలో, మరొక




వైస్ ఎంపీపీ-2 హొదాను కించపరిచే విధంగా ఉద్దేశపూర్వకంగా క్రింది వరుసలో(చివరికి) వైస్ ఎంపీపీ-2 హొదా కలిగిన పేరును చివరన రాయడంలో ఫోటో కాల్స్ అధికారుల యొక్క ఉద్దేశం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వైస్ ఎంపీపీ-2 హొదా కలిగిన ప్రజాప్రతినిధి పేరును మాత్రం ఆఖరికి క్రింద వరుసలో రాయడంతో నిర్లక్ష్య ధోరణితోనే వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా చివరి వరసలో వైస్ ఎంపీపీ-2 (కేడర్ )హొదాను రాసి ఆ హొదాపై పేపర్ ను అతికించి హొదాను రాయడం ప్రోటోకాల్స్ రాసిన అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా రాసినట్టు కనిపిస్తో

AP 4PG 22 05 2025 thursday qxp_Layout 1 22-05-2025 06:26 AM Page 2



## ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి



కూడేరు, మే 21 (అనంత ప్రభ)
చిత్తూరు ఎంపీ, మరియు వైఎస్ఆర్సిపి రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి అనంతపురానికి వచ్చిన సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు జల్లిపల్లి మంజునాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థి విభాగాలు సంబంధించి పలు సమస్యలపై ఎప్పటికప్పుడు వారికి అందుబాటులో ఉంటూ విద్యార్థుల సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నించాలని ఆయన అన్నారు.

## జడ్పీ చైర్మన్ ఛాంబర్ లో ముఖ్యమంత్రి ఫొటో లేకపోవడం సిగ్గు చేటు.. ఎమ్మెల్యే అమిలినేని



అనంతపురం, మే 21 (అనంత ప్రభ )అనంతపురం జిల్లా పరిషత్ ఛాంబర్ లొ మాజీ ముక్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఫోటో చూసి జడ్పీ చైర్మన్ చాంబర్ లో నేటికీ మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫోటో ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యేలు
జడ్పీ చైర్మన్ ఛాంబర్ లో ముఖ్యమంత్రి ఫొటో లేకపోవడం సిగ్గు చేటు.. ఎమ్మెల్యే అమిలినేని

ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పీ చైర్మన్ చాంబార్ లో నేటికీ మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫొటో ఉండటం చూసి జడ్పీ సీఈఓ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు గారు, దగ్గుబాటి వెంకట ప్రసాద్, ఎమ్ ఎస్ రాజు. ఎమ్మెల్యేలు చెప్పే వరకు కూడా జగన్ ఫొటో మార్చని జడ్పీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో వెను వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఫొటో తెప్పించి దగ్గరుండి ఫొటో పెట్టించిన ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు గారు, దగ్గుబాటి వెంకట ప్రసాద్ ఎమ్ ఎస్ రాజు ఈ కార్యక్రమం లొ పాలుగోన్నారు.

## మినీ మహానాడు కు తరలి వెళ్లిన శింగనమల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు



శింగనమల, మే 21 (అనంత ప్రభ)
గార్లదిన్నె జరుగు మినీ మహానాడు కు తరలి వెళ్లిన తెలుగు యువత
సింగనమల మండల కేంద్రంలో తెలుగు యువత నాయకులు డి మునీంద్ర ఆధ్వర్యంలో..... అత్యధికంగా బైక్ ర్యాలీ ద్వారా గార్లదిన్నె మండల కేంద్రంలో జరుగు మినీ మహానాడుకు బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో... తెలుగు యువత నాయకులను అక్రమ కేసుల ద్వారా ఇబ్బందులు గురిచేసి అరాచక పాలనను అంతం వందించాలనే ధ్యేయంతో ప్రతి ఒక్క యువత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే అనంతపురం పార్లమెంటు ఎంపీ గెలుపుకి ఎంతో కృషిచేసి ఈరోజు ప్రభుత్వం ఏర్పడినంక సింగనమల నియోజకవర్గం లో జరుపుకొను మినీ మహానాడు పండుగ కార్యక్రమానికి సింగనమల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత అత్యధికంగా బైక్ ర్యాలీ నిర్వహించి గార్లదిన్నె గ్రామానికి తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మినీ మహానాడులో పాల్గొన్న అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, మే 21 (అనంత ప్రభ)
శింగనమల నియోజకవర్గం మినీ మహానాడు గార్లదిన్న మండల కేంద్రంలోని టీ కన్వెన్షన్ హాలులో శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎడిసిసి చైర్మన్ కేశవ రెడ్డి ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నర్సా నాయుడు రామలింగ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.
నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఈ రోజు కోటికి పైగా సభ్యులతో దేశంలోనే అతి పెద్ద ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందింది. 164 సీట్లు గెలిచి అధికారంలోకి రావడం మా కార్యకర్తల శ్రమకి ప్రతిఫలం.
కార్యకర్తలే మా బలం, నాయకులు ఉండడానికి ముందు ఉన్నవాళ్లు వారు. వారి కృషిని గౌరవించాలి, వారి సమస్యలు వినాలి, పరిష్కరించాలి

## ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి



అనంతపురం, మే 21 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు అనంతపురం జిల్లాలోని స్థానిక డిఈఓ ఆఫీస్ నందు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నారాయణ, శ్రీ చైతన్య, ఎస్ ఆర్, వెరిడియన్, ఎరా, విద్యాసంస్థలు విచ్చలవిడిగా ధనమే ధ్యేయంగా ఫీజుల దోపిడీ చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా వ్యాప్తంగా పిఆర్ఓల చేత అడ్మిషన్లు చేస్తూ, ఎన్నికల ప్రచారాన్ని మించి కార్పొరేట్ విద్యాసంస్థలు మాయ మాటలు చెప్పి ప్రచారం చేస్తూ అక్రమ అడ్మిషన్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా యం.ఈ.ఓ లు కేవలం ఆఫీసులకు పరిమితమై పరిమితమవుతున్నారు. కాబట్టి ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని జిల్లా ఉన్నతాధికారులకు హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమం లో పీడీ ఎస్ యూ కోశాధికారి బండారు శంకర్, జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్, మహీంద్రా,తేజ తదితరులు పాల్గొన్నారు

## మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వం కలిసిన జిల్లా సోషల్ మీడియా బిల్లే అభిలాష్




రాప్తాడు, మే 21 అనంత ప్రభ
రాప్తాడు మండలం పాలచర్ల కు చెందిన రాప్తాడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా బిల్లె అభిలాష్ రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తో కలిసి విజయవాడలోనే తాడేపల్లి వైయస్ఆర్సీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## నేడు రాప్తాడు నియోజకవర్గ మినీ మహానాడు



అనంతపురం, మే 21 (అనంత ప్రభ) )
నేడు రాప్తాడు నియోజకవర్గ మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లపై ఎమ్మెల్యే సునీత అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చేలా చూడాలని నాయకులకు సూచించారు. రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానం కళ్యాణమండపం వేదికగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకురాలు ఆదోని కృష్ణమ్మ ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారని ఎమ్మెల్యే సునీత తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మహానాడు వేదికగా గత రెండేళ్లుగా జరిగిన పరిణామాలు, పార్టీ అధికారంలోకి వచ్చిన తీరు కార్యకర్తలు ఎదుర్కొన్న ఇబ్బందులు వంటి అంశాల గురించి చర్చించనున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డు, కండువా ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా మహానాడు వేదికగా నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు......







## ఆరుబయట నిద్రపోతే ఎన్ని ప్రయోజనాలో తెలుసా? డోన్ట్ మిస్!



ఆరు బయట నిద్రపోవడం చాలామందికి ఇష్టం. ఎంత మంచి జ్ఞాపకమో అంటూ ఫ్లాష్ బ్యాక్ కి వెళ్లిపోతారు కూడా. అప్పట్లో వే-ుము అని కథలుగా చెప్పే నడివయస్కులు మీకూ తెలిసే ఉంటారు. ఇప్పుడంటే అంతా ఏసి రూములకు అలవాటయ్యారు. కానీ ఇది వరకు వేసవి వచ్చిందంటే అందరూ ఆరుబయటో, డాబామీదో పడుకునేవారు. నీలాకాశం చూస్తూ నిద్రపోయే అదృష్టం ఈ జెనరేషన్ జనాలకు లేదు మరి. అప్పుడు ఉక్కపోత భరించలేక ఆరుబయట పడుకునే వారు. కానీ అదే ఆరోగ్యానికి మంచిదని కొత్తగా అధ్యయనాలు జరిపి రుజువులు చూపుతున్నారు శాస్త్రవేత్తలు.

ఏ సంఘటన బాధించి డిప్రెషన్ వచ్చేసినా కాసేపలా బయట పడుకుని ఆకాశం వంక చూడమని చెబుతున్నారు మానసిక నిపుణులు. అలా ఆరుబయట గడపడం మనసుకు ఉల్లాసం, శరీరానికి ఆరోగ్యం ఇస్తుందట. ఈ అపార్టుమెంటుల్లో ఆరు బయటకెక్కడికి వెళ్లేదీ అనకండి. సరదాగా అప్పుడప్పుడు కాంపింగులకైనా వెళ్లాలని సలహా ఇస్తున్నారు ఎక్స్ పర్ట్స్.

ఆరుబయట నిద్రపోతే సర్కాడియన్ రిథమ్ సమయం రెండు గంటలు వెనక్కి వెళ్లిందని ఈ మధ్యే జరిపిన ఒక అధ్యయనం ద్వారా నిరూపితమైందట. అంటే మీరు రెండు గంటల ముందుగానే నిద్ర లేచేస్తారన్న మాట. సర్కాడియన్ రీసెట్ అనేది శరీరం అలవాటు పడిన నిద్రా చక్రాన్ని మార్చడమని అర్థం. ఈ సర్కాడియన్ రిథమ్ మీద కాంతి, ఉష్ణోగ్రత వంటి రకరకాల కారణాలు ప్రభావం చూపుతాయి.

ప్రస్తుతం మన చుట్టూ పరిసరాల్లో అంతులేనంత ఆర్టిఫిషియల్ లైట్ ఉంది. ఆరుబయట సమయం గడపడం అంటే ఈ ఆర్టిఫిషియల్ లైట్ కి దూరంగా ఉండడం అని అర్థం. ఇంట్లో బెడ్ రూమ్ లో ఒక్కరే పడుకుంటారు. లేదా ఇద్దరుంటారు. అందులో ఒకరు నిద్ర పోవడమో లేక ఎవరి ఫోన్లు వారు చూస్తుండటమో చేస్తుంటారు. ఇలా కాకుండా ఆరుబయట బృందంగా అప్పుడప్పుడు పడుకుంటే కబుర్లలో సమయం గడుస్తుంది. తెలియకుండానే కన్నుమలిగి ప్రయత్నం లేకుండానే నిద్ర పట్టేస్తుంది. ఇది మనస్సు, శరీరం రెండూ రెజువనేట్ అయ్యేందుకు ఒక మంచి అవకాశమని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఒత్తిడి లేని జీవితాలు ఈ రోజుల్లో అంత సులభం కాదు. రోజులో దాదాపుగా 8,10 గంటల పాటు తీవ్రమైన ఒత్తిడిలోనే సగం జనాభా బతికేస్తున్నారు. ఇది నాడీవ్యవస్థ మీద, మెదడు పనితీరు మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. అనుక్షణం ఏదో ఒక యంత్ర శబ్దంలోనే సమయం గడుపుతున్నాం మనం. అలాకాకుండా ప్రకృతిలోని సహజమైన శబ్దాల నడుమ, బహిరంగ ప్రదేశాల్లో గడిపినపుడు మన శరీరంలో కార్టిసాల్ స్థాయి గణనీయంగా తగ్గడాన్ని గమనించారట. జర్నల్ ఎన్విరాన్మెంట్ అండ్ బిహేవియర్ లో చెట్లను చూస్తే ఒత్తిడి తగ్గడాన్ని గుర్తించినట్లు ఒక అధ్యయన ఫలితాలుగా ప్రచురించారు.

అర్థరాత్రి వీచే చల్లని గాలిని ఏ ఏసి గాలితోనూ పోల్చలేము. ఇలా ఆరుబయట గడిపే సమయం చాలా మంచిదని మానసిక, శారీరక ఆరోగ్యాన్ని అందిస్తుందని పరిశోధనలు పునరుద్ఘాటిసన్నాయి. అందుకే వేసవిలో ఒక వారం పాటు అలా ఊరెళ్లి ఆరుబయట పడుకోవడం బెటర్. లేదంటే క్యాంపింగ్ చేసుకోవచ్చు కూడాను.